నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

కరెంట్ అఫైర్స్



# అంతరిక్ష యాత్రలు.. 'స్పేస్ క్రాఫ్ట్' సేవలు

## GSLV-F4 ప్రయోగం విజయవంతం

- GSLV అంటే జియో సింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్
- GSLV అనేది 4వ తరం రాకెట్
- ప్రయోగించిన తేదీ: 2024, ఫిబ్రవరి 17 (27:30 గంటల కౌంట్‌డౌన్ తర్వాత)
- దీన్ని తిరుపతి జిల్లాలోని శ్రీహరికోటలో ఉన్న SDSC-SHAR లోని రెండో ప్రయోగ వేదిక నుంచి 5:30 PM కు ప్రయోగించారు
- SDSC- సతీష్ ధావన్ స్పేస్ సెంటర్
- SHAR- Sriharikota High Attitude Range
- ఇది ప్రయోగించిన ఉపగ్రహం- ఇన్‌శాట్-3డీఎస్ (INSAT-3DS)
- ఈ ప్రయోగానికి కేంద్ర భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ నిధులు మంజూరు చేసింది
- ప్రస్తుత కేంద్ర భూ విజ్ఞాన శాఖా మంత్రి- కిరణ్ రిజిజు

### ఇన్‌శాట్-3డీఎస్ గురించి..

- బరువు- 2,274 కిలోలు
- ఇది జియో స్టేషనరీ ఆర్బిట్ నుంచి పని చేయనున్న మూడో తరం వాతావరణ ఉపగ్రహం. ఇది ఒక ఫాలో ఆన్ మిషన్.
- ఈ ఉపగ్రహం మెరుగైన వాతావరణ పరిశీలనలు, వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికల కోసం భూమి, సముద్ర ఉపరితలాల పర్యవేక్షణ కోసం రూపొందించిన ప్రత్యేక మిషన్.

### ఈ ఉపగ్రహం తీసుకెళ్లిన పేలోడ్స్ (4)

- ఇది ప్రస్తుతం పని చేస్తున్న ఇన్‌శాట్-3డీ & ఇన్‌శాట్-3డీఆర్ ఇన్-ఆర్బిట్ శాటిలైట్‌లతో పాటు వాతావరణ సేవలను పెంపొందిస్తుంది.
- 6 చానెల్ ఇమేజర్
- 19 చానెల్ సౌండర్ పేలోడ్
- డేటా రిలే ట్రాన్స్‌పాండర్ (DRT)
- శాటిలైట్ ఎయిడెడ్ సెర్చ్ & రెస్క్యూ ట్రాన్స్‌పాండర్స్ (SA & SR)
- 6 చానెల్ ఇమేజర్ భూమి, వాతావరణం ఫొటోలను తీస్తుంది
- 19 చానెల్ సౌండర్ వాతావరణ సమాచారాన్ని అందిస్తుంది
- DRT & SA & SR లు సమాచార ఉపగ్రహాలు
- DRT అన్ని రకాల డేటాను సేకరిస్తుంది
- SA &SR హెచ్చరికను జారీ చేస్తుంది. గ్లోబల్ సెర్చ్, రెస్క్యూ సేవలకు ఉపయోగపడుతుంది
- ఇన్సాట్-3డీఎస్ సేకరించిన వాతావరణ సమాచారాన్ని కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ సంస్థలు ఉపయోగించుకుంటాయి
- IMD- India Meteorological Depart ment
- NCMRWF - National Centre for Medium Range Weather Forecasting
- IITM- Indian Institute of Tropical Meteorology (పుణె)
- NIOT- National Institute of Ocean Technology (చెన్నై)
- INCOIS- Indian National Centre for Ocean Information Services
- ప్రయోగించిన 18.46 నిమిషాల తర్వాత నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది
  - పెరిజీ - 170 కి.మీ
  - అపోజీ- 36,647 కి.మీ

GSLV-F4 రాకెట్ గురించి..

- ఎత్తు- 51.7 మీటర్లు
- బరువు- 420 టన్నులు
- దశలు- 3 (S139+ L40+ CUS15)
- స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన క్రయోజెనిక్ ఇంజిన్‌తో ఈ రాకెట్ ప్రయోగం చేయడం ఇది 10వ సారి. మొత్తంగా 16వ ప్రయోగం. 12వ విజయం

### ఇప్పటివరకు ఇస్రో చేసిన ప్రయోగాలు (ఫిబ్రవరి 17, 2024 నాటికి)

- స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన క్రయోజెనిక్ ఇంజిన్‌తో పని చేస్తున్న 7వ రాకెట్
- GSLV-MK II ను 2001 నుంచి ఉపయోగిస్తున్నారు
- స్పేస్ క్రాఫ్ట్ మిషన్లు- 124
- లాంచ్ మిషన్లు - 96
- ప్రైవేటు సంస్థలు లేదా విద్యార్థులు తయారు చేసిన ఉపగ్రహాలు-17
- విదేశీ ఉపగ్రహాలు- 432 (34 దేశాలకు చెందినవి)
- ఇస్రో సౌకర్యంతో ప్రయోగించినది- 1
- రీ-ఎంట్రీ మిషన్స్- 6

### SHAR నుంచి చేసిన ప్రయోగాలు (ఫిబ్రవరి 17, 2024 నాటికి)

- మొత్తం ప్రయోగాలు- 93
- PSLV రాకెట్‌లు - 60
- GSLV రాకెట్‌లు - 16
- LVM3 రాకెట్‌లు - 7
- SSLV రాకెట్‌లు - 2
- ASLV రాకెట్‌లు- 4
- SLV రాకెట్‌లు- 4 ఉన్నాయి

### Space Craft

- భూమి నుంచి అంతరిక్షంలోకి విభిన్న అవసరాల కోసం యాత్రలను నిర్వహించే వాహనం Space Craft.
- వీటిని ముఖ్యంగా భూమి చుట్టూ నిర్ధారిత కక్ష్యల్లో పరిభ్రమించడానికి, చంద్రుడి మీదకు ప్రయోగించడానికి ఇతర గ్రహాల అన్వేషణలో ఉపయోగిస్తారు.

**ఉదా:** చంద్రయాన్, చంద్రయాన్-2, చంద్రయాన్-3, మంగళయాన్ మొదలైనవి

- భూమి గురుత్వాకర్షణ పరిధిని దాటి ప్రయాణించడానికి దానికి అధిక బలాన్ని అందించాల్సి ఉంటుంది. దీన్ని వాహక నౌక ద్వారా అందిస్తారు.

### కక్ష్య

- అంతరిక్షంలోని ఒక వస్తువు గురుత్వాకర్షణ కారణంగా మరొక వస్తువు చుట్టూ వక్రమార్గంలో నిరంతరం పరిభ్రమించే పథం.
- జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్- (భూ అనువర్తన బదిలీ కక్ష్యలు)
- భూమి నుంచి ఉపగ్రహాలను ప్రయోగ వాహక నౌకల్లో అంతరిక్షంలోకి ప్రయోగించే క్రమంలో ఉపగ్రహాలు ఎప్పుడూ వాటి తుది కక్ష్యలో నేరుగా ప్రవేశపెట్టబడవు.
- బదులుగా ఉపగ్రహాలను వాటి నిర్ధారిత కక్ష్యల కంటే దిగువన ఉండే ఒక బదిలీ కక్ష్యలోకి ప్రయోగిస్తారు. అక్కడి నుంచి వాటిలోని Liquid Apogee Motor/LAM వంటి అంతర్నిర్మిత మోటార్లను మండించి ఉపగ్రహం లేదా అంతరిక్ష నౌక ఒక కక్ష్య నుంచి దాని పైనున్న మరొక కక్ష్యలోకి కదిలేలా చేస్తారు. ఈ విధంగా బదిలీ కక్ష్యల నుంచి వాటి నిర్దేశిత కక్ష్యలకు పంపడాన్ని 'కక్ష్యా పెంపు చర్యలు' (Orbital Raising Manevvers) అంటారు.

తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187



### 6వ తేదీ తరువాయి

20. 2023, డిసెంబర్ 29న ప్రారంభించిన NTPS గురించి సరైనది?
ఎ. NTPS అంటే National Transit Pass System
బి. NTPSని 'One Nation-One Pass'గా అభివర్ణిస్తున్నారు
సి. NTPSలో ఇప్పటికే 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చేరాయి
డి. NTPS ద్వారా దేశమంతటా వెదురు, కలప ఇతర అటవీ ఉత్పత్తుల రవాణాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చేయవచ్చు
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, డి

21. 2023, డిసెంబర్ 29న 'డాంగ్‌జన్' చైనాలో ఏ మంత్రిగా నియమితులయ్యారు?
1) ఆర్థిక మంత్రి 2) రక్షణ మంత్రి
3) రవాణా మంత్రి
4) అటవీ మంత్రి

22. కాంచన్ దేవి గురించి సరికాని వాక్యం?
ఎ. మధ్యప్రదేశ్ క్యాడర్‌కు చెందిన 1991 బ్యాచ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీసు అధికారిణి
బి. ఈమె ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ICFRE) కు డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు
సి. ICFRE కు ఈమె రెండో మహిళా డైరెక్టర్ జనరల్
డి. ICFRE ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి, డి 4) సి, డి

23. 2023, నవంబర్ 29న మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు దేశంలో తొలిసారిగా ఒక మహిళను ఎయిడ్-డి-క్యాంప్‌గా నియమించారు, ఆమె పేరు?
1) మనీషా పాధీ
2) ఫాతిమా వసీం
3) గీతికా కౌల్
4) తానియా షెర్గిల్

24. 2023 నవంబర్‌లో ఎన్నికలు జరిగి డిసెంబర్ 3న ఫలితాలు వెలువడిన రాష్ట్రాలు ఏవి?
1) తెలంగాణ, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్
2) తెలంగాణ, మిజోరం, జార్ఖండ్, రాజస్థాన్, మేఘాలయ
3) తెలంగాణ, మిజోరం, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, జార్ఖండ్
4) తెలంగాణ, మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్

25. కృత్రిమ మేధ రంగంలో వివిధ రకాల సమాచారాన్ని యూజర్లకు కచ్చితత్వంతో అందించడానికి 'జెమిని' పేరుతో కొత్త మోడల్‌ను తీసుకొచ్చిన సంస్థ?
1) మైక్రోసాఫ్ట్ 2) గూగుల్
3) ఓపెన్ ఏఐ 4) అమెజాన్

26. కింది వాటిలో సరైన వాక్యమేది?
ఎ. అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం మొదటి ర్యాంకింగ్స్‌లో తెలంగాణలోని కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని తిరియాణి బ్లాక్ దేశంలో మొదటి స్థానం పొందింది
బి. ఈ అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం ర్యాంకింగ్స్‌ను నీతి ఆయోగ్ విడుదల చేసింది
సి. ఈ అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో దేశంలోని 27 జిల్లాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 329 జిల్లాల్లోని 500 బ్లాకులు భాగస్వాములుగా ఉన్నాయి
డి. ఈ ప్రోగ్రాంలో ఏపీ నుంచి ఏడు జిల్లాల నుంచి 15 బ్లాకులు ఉన్నాయి
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి

27. 2023లో భౌతిక శాస్త్రంలో నోబెల్ పొందిన శాస్త్రవేత్తలు?
1) పియరీ అగొస్టోని, మూంగి.జి.బావెండి, లూయిస్ ఇ.బ్రస్
2) అలెస్కీ ఎకిమోవ్, లూయిస్ ఇ.బ్రస్, అన్నే ఎల్.హుల్లియర్
3) పెరెన్క్ క్రౌజ్, పియరీ అగొస్టోని, అలెస్కీ ఎకిమోవ్
4) పియరీ అగొస్టోని, పెరెన్క్ క్రౌజ్, అన్నే ఎల్.హుల్లియర్

28. జమ్ముకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించిన రాజ్యాంగ ప్రకరణ 370 రద్దుపై కేంద్ర నిర్ణయాన్ని సవాలు చేస్తూ వేసిన కేసులో దాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు తన తుది తీర్పును వెలువరించింది, ఆ తీర్పు చెప్పిన ధర్మాసనం ఏది?
1) జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ కృష్ణమురారి, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్
2) జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్
3) జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ రవీంద్రభట్, జస్టిస్ కృష్ణమురారి
4) జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ రవీంద్రభట్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కృష్ణమురారి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 20. 2 | 21. 2 | 22. 4 | 23. 1 |
| 24. 4 | 25. 2 | 26. 1 | 27. 4 |
| 28.2 | | | |

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

**బెల్‌లో..**
పంచకులలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 19
- పోస్టులు: హవల్దార్ సెక్యూరిటీ, ఐటీఐ (ఎలక్ట్రికల్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డ్రాఫ్ట్స్‌మ్యాన్)
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మార్చి 13
- వెబ్‌సైట్: www.bel-india.in

**ఐఆర్‌ఈఎల్‌లో..**
ప్రభుత్వ సంస్థ ఐఆర్‌ఈఎల్ (ఇండియా) లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 67
- పోస్టులు: ట్రేడ్స్‌మ్యాన్ ట్రెయినీ, ఆపరేటర్ కెమికల్ ప్లాంట్
- విభాగాలు: ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఏవోసీపీ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మార్చి 15
- వెబ్‌సైట్: www.irel.co.in

**నాన్ టీచింగ్ స్టాఫ్**
చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీఎం)లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 41
- పోస్టులు: జూనియర్ టెక్నీషియన్, సూపరింటెండింగ్ ఇంజినీర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 2
- వెబ్‌సైట్:https://recruit.iitm.ac.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**
పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్.. తెలంగాణ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కాకతీయుల కాలంలో రూపుదిద్దుకున్న నృత్యం ఏది?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

1. బోనాల పండుగ సందర్భంగా సికింద్రాబాద్‌లో వండిన అన్నం ఎవరికి సమర్పిస్తారు?
1) కలకత్తా కాళికి
2) ఉజ్జయిని మహంకాళికి
3) రేణుక ఎల్లమ్మకు
4) పెద్దమ్మకు

2. షోయబుల్లాఖాన్ సంపాదకత్వంలో వెలువడిన వార్తాపత్రిక పేరు?
1) ఇమ్రోజ్ 2) రయ్యత్
3) భాగ్యనగర్
4) దక్కన్ క్రానికల్

3. పండితారాధ్య చరిత్ర రచయిత ఎవరు?
1) వల్లభాచార్య
2) రుద్రదేవ
3) పాల్కురికి సోమనాథుడు
4) గణపతి దేవుడు

4. నిజామాబాద్ జిల్లాలోని అలీసాగర్‌కు ఎవరి పేరు పెట్టారు?
1) అలీ యావర్
2) అలీ నవాజ్ జంగ్
3) అలీ సూర్ జంగ్
4) మహ్మద్ అలీ మీర్జా

5. బతుకమ్మ చివరి రోజును ఏమంటారు?
1) సద్దుల బతుకమ్మ
2) మహాదేవ బతుకమ్మ
3) సత్య బతుకమ్మ
4) పూర్ణ బతుకమ్మ

6. ఫణిగిరి అనే గ్రామం దేనికి ప్రసిద్ధి?
1) శివుని దేవాలయం
2) శ్రీరాముని దేవాలయం
3) బుద్ధుని క్షేత్రం
4) జైన దేవాలయం

7. మండి సినిమా కథా వస్తువు?
1) వరంగల్ ధాన్యం మార్కెట్ కథ
2) ముంబయిలోని ఆడ శిశువు కథ
3) హైదరాబాద్‌లోని వేశ్యల కథ
4) కలకత్తాలోని పడుపు వృత్తి కథ

8. కోయతెగల వారు ఏ జిల్లాలో ఎక్కువగా ఉన్నారు?
1) నిజామాబాద్ 2) నల్లగొండ
3) ఖమ్మం
4) మహబూబ్‌నగర్

9. 1969 తెలంగాణ ఉద్యమ కాలంలో మొట్టమొదటి సారిగా మంత్రి పదవికి రాజీనామా చేసిన నాయకుడి పేరు?
1) మర్రి చెన్నారెడ్డి
2) టి. అంజయ్య
3) కొండా లక్ష్మణ్ బాపూజీ
4) జె.బి. నరసింగరావు

10. బాల సంతులు ఒక?
1) నృత్యరూపం
2) కుల సమూహం
3) తెలంగాణ బాల కళాకారులు
4) ఆదిలాబాద్‌లో ఒక నది

11. వీర తెలంగాణ సినిమా దర్శకుడు ఎవరు?
1) దాసరి నారాయణరావు
2) ఆర్.నారాయణ మూర్తి
3) బి. నర్సింగరావు
4) మృణాల్ సేన్

12. తెలంగాణ నుంచి పెద్ద మనుషుల ఒప్పందంతో సంబంధం లేనిది ఎవరు?
1) స్వామి రామానంద తీర్థ
2) కొండా వెంకట రంగారెడ్డి
3) పి.వి.నరసింహారావు
4) మర్రి చెన్నారెడ్డి

13. నిజాం రాజ్యం అధికార రేడియో ఏది?
1) దక్కన్ రేడియో
2) అఖిల హైదరాబాద్ రేడియో
3) నిజాం రేడియో
4) గోల్కొండ రేడియో

14. రామప్ప దేవాలయానికి ఎవరి పేరు పెట్టారు?
1) రామ ప్రతాపరుద్ర అనే పాలకుని పేరు
2) రామప్ప పంతులు అనే పూజారి పేరు
3) రామప్ప అనే శిల్పి పేరు
4) శ్రీరామ ప్రభువు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2 | 2-1 | 3-3 | 4-2 |
| 5-1 | 6-3 | 7-3 | 8-3 |
| 9-3 | 10-2 | 11-2 | 12-1 |
| 13-1 | 14-3 | | |



1. కింది ప్రవచనాల్లో ఏది సరైనది కాదు?
1) నిజాం అలీఖాన్ ఇంగ్లిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో సైనిక సహకార ఒప్పందం చేసుకున్నాడు
2) 1839లో హైదరాబాద్‌లో వహాబీ కుట్ర జరిగింది
3) 1854లో నిజాం ప్రభుత్వం, ఇంగ్లిష్ ఈస్టిండియా కంపెనీ బీరార్ ఒప్పందంపై సంతకాలు చేశాయి
4) 1857 సిపాయిల తిరుగుబాటు సమయంలో హైదరాబాద్ రెసిడెంట్‌గా కల్నల్ డేవిడ్ సన్ ఉన్నాడు

2. జల్ జంగిల్ జమీన్ నినాదాన్ని ఇచ్చింది ఎవరు?
1) రాంజీ గోండ్ 2) బిర్సాముండా
3) కుమ్రం భీమ్ 4) హాజీ గోండ్

3. నిజాం రాజ్యంలో హోలి సిక్కా రూపాయిని ఎవరు ప్రవేశ పెట్టారు?
1) మొదటి సాలార్‌జంగ్
2) రెండో సాలార్‌జంగ్
3) మూడో సాలార్‌జంగ్
4) నాలుగో సాలార్‌జంగ్

4. 20వ శతాబ్దంలో హైదరాబాద్ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన చీఫ్ ఇంజినీర్ ఎవరు?
1) నవాబ్ అలీ యావర్ జంగ్
2) నవాబ్ అలీ నవాజ్ జంగ్
3) నవాబ్ మీర్జా నవాబ్ జంగ్
4) నవాబ్ మీర్జా మోయిన్ జంగ్

5. కిందివారిలో ఎవరు కోహినూర్ వజ్రాన్ని షాజహాన్‌కు బహూకరించారు?
1) హుస్సేన్ షా వలీ
2) మహ్మద్ సయీద్ (మీర్ జుమ్లా)
3) షేక్ మహ్మద్ (ఇబన్ ఖాతూన్ )
4) ఖైరత్‌ఖాన్

6. కుమ్రంభీమ్ ఎక్కడ జన్మించాడు?
1) బడే ఘాట్ 2) ఇంద్రవెల్లి
3) జోడేఘాట్ 4) ఉట్నూర్

7. కింది వాటిని జతపరచండి?

| జాబితా -1 | జాబితా -2 |
|---|---|
| ఎ) నీలగిరి పత్రిక | 1) సురవరం ప్రతాపరెడ్డి |
| బి) రయ్యత్ | 2) షబ్నవీస్ నరసింహారావు |
| సి) జనధర్మ | 3) మందుముల నరసింగరావు |
| డి) గోల్కొండ పత్రిక | 4) ఎం. శ్రీనివాస చార్య |

1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-4, బి-1, సి-3, డి-2
4) ఎ-1, బి-2, సి-3, డి-4

8. ప్రతిపాదన(ఎ): హైదరాబాద్ రాష్ట్రంలో 20వ శతాబ్దం తొలిపాదంలో అనేక పత్రికలు ప్రారంభమయ్యాయి.
కారణం(ఆర్): హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజలను చైతన్య పరచడంలో ప్రెస్ క్రియాశీల పాత్ర పోషించింది.
1) (ఎ), (ఆర్) రెండు సరైనవే, (ఆర్) కు (ఎ) సరైన వివరణ
2) (ఎ), (ఆర్) రెండు నిజం కానీ (ఎ) కు (ఆర్) సరైన వివరణ కాదు
3) (ఎ) నిజం కానీ (ఆర్) తప్పు
4) (ఎ) తప్పు కానీ (ఆర్) నిజం

9. ప్రతిపాదన(ఎ): మొదటి సాలార్‌జంగ్ 1868లో ముల్కీలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాడు.
కారణం(ఆర్): స్థానికేతరులను ఉద్యోగాల్లో నియమించడం వల్ల ముల్కీల్లో అసంతృప్తి ప్రబలింది.
1) (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్) కు (ఎ) సరైన వివరణ
2) (ఎ), (ఆర్) రెండూ నిజం కానీ (ఎ) కు (ఆర్) సరైన వివరణ కాదు
3) (ఎ) నిజం కానీ (ఆర్) తప్పు
4) (ఎ) తప్పు కానీ (ఆర్) నిజం

10. నానాఘాట్ శాసనాన్ని వేయించింది?
1) బాలశ్రీ 2) దేవి నాగానిక
3) వేదశ్రీ 4) శాంతిశ్రీ

11. శాతవాహనుల కాలంలో కింది ఏ రేవు పట్టణం ప్రముఖమైంది?
1) బరుకచ్ఛ (బరిగజ) 2) నాసిక్
3) ధరణికోట 4) కళ్యాణ

12. కింది వాటిలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి?
1) హాలుడు గాథాసప్తశతి
2) గుణాఢ్యుడు బృహత్కథ
3) బాలశ్రీ నాసిక్ శాసనం
4) నాగానిక ఎల్లోరా శాసనం

13. కింది వాటిని జతపరచండి?

| | |
|---|---|
| ఎ) నేలకొండపల్లి | 1) జైన కేంద్రం |
| బి) కొలనుపాక | 2) బౌద్ధ స్థూపం |
| సి) అలంపూర్ | 3) హిందూ దేవాలయం |
| డి) కన్హేరి | 4) బౌద్ధ చైత్యం |

1) ఎ-2, బి-1, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-4, బి-2, సి-3, డి-1

14. ప్రతిపాదన(ఎ): శాతవాహనుల కాలంలో బౌద్ధమతం ఉన్నత దశకు చేరింది.
కారణం(ఆర్): శాతవాహనుల కాలంనాటి చిత్రలేఖనాలు అజంతా గుహల్లో కలవు.
1) (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్) కు (ఎ) సరైన వివరణ
2) (ఎ), (ఆర్) రెండూ నిజం కానీ (ఎ) కు (ఆర్) సరైన వివరణ కాదు
3) (ఎ) నిజం కానీ (ఆర్) తప్పు
4) (ఎ) తప్పు కానీ (ఆర్) నిజం

15. కింది వాటిలో ఏ వివరణ సరైనది కాదు?
1) కాకతీయులు రాష్ట్రకూటులకు సామంతులు
2) యాదవులు కాకతీయ రాజ్యంపై దండయాత్ర చేశారు
3) తెలుగు భాష మాట్లాడే ప్రాంతాలన్నీ కాకతీయుల ఆధీనంలో ఉండేవి
4) కాకతీయులు పాండ్యులతో పోరాడారు

16. కాకతీయుల కాలంలో రూపుదిద్దుకున్న నృత్యం ఏది?
1) భరతనాట్యం 2) పేరిణీ నృత్యం
3) కూచిపూడి నృత్యం
4) కథాకళి నృత్యం

17. కింది వాటిలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి?
1) హనుమకొండ శాసనం రుద్రదేవ
2) బయ్యారం చెరువు శాసనం- మేడాంబ
3) పాలంపేట శాసనం - రేచర్ల రుద్రుడు
4) మోటుపల్లి శాసనం - గణపతి దేవుడు

18. సమ్మక్క-సారక్క ఏ రాజుతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయారు?
1) రుద్రదేవుడు 2) గణపతి దేవుడు
3) రుద్రమదేవి 4) ప్రతాపరుద్రుడు

19. కింది వాటిని జతపరచండి?

| | |
|---|---|
| ఎ) వేయిస్తంభాల గుడి | 1) నృత్యరత్నావళి |
| బి) రుద్రమదేవి | 2) మొట్టమొదటి సార్వభౌమ కాకతీయ రాజు |
| సి) రుద్రదేవుడు | 3) నాయంకర విధానం |
| డి) జాయప | 4) హనుమకొండ |

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

20. కుతుబ్‌షాహీల కాలంలో 'సతి' ఆచారం అమల్లో ఉందని పేర్కొన్న విదేశీయ యాత్రికుడు?
1) టావెర్నియర్ 2) మెథోల్డ్
3) బెర్నియర్ 4) థామస్ బౌరీ

21. కింది వాటిని జతపరచండి?

| జాబితా-1 | జాబితా -2 |
|---|---|
| ఎ) మహ్మద్ కులీ | 1) 1612 |
| బి) జంషీద్ | 2) 1550 |
| సి) ఇబ్రహీం కుతుబ్‌షా | 3) 1543 |
| డి) మహమ్మద్ కుతుబ్‌షా | 4) 1518 |

1) ఎ-1, బి-3, సి-4, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-3, బి-2, సి-4, డి-1

22. హైదరాబాద్ రాష్ట్రంలో పర్షియన్ స్థానంలో ఉర్దూను అధికార భాషగా ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?
1) 1882 2) 1883
3) 1884 4) 1885

23. మహ్మద్ కులీ కుతుబ్‌షా రచనలు ఏ పేరుతో ముంద్రించారు?
1) ఖుబులియత్ 2) దిల్‌ఖుష్
3) ప్యారాగీత్ 4) ఖులియత్

24. నిజాం ఉల్-ముల్క్ అసలు పేరు?
1) మీర్ కమ్రుద్దీన్ 2) చిన్‌కిలిచ్ ఖాన్
3) ఫతేజంగ్ 4) అసఫ్‌జా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-3 | 3-1 | 4-2 |
| 5-2 | 6-3 | 7-1 | 8-1 |
| 9-1 | 10-2 | 11-1 | 12-4 |
| 13-1 | 14-2 | 15-3 | 16-2 |
| 17-2 | 18-4 | 19-1 | 20-3 |
| 21-2 | 22-3 | 23-4 | 24-1 |